సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. నెల్లిమర్ల మండలం గరికిపేటలో మహంతి పాపయ్యమ్మ కుటుంబానికి రూ.5 లక్షలు బీమా చెక్కును శనివారం అందజేశారు. పాపయ్యమ్మ ఇటీవల గ్యాస్ సిలిండర్ లీకైన ప్రమాదంలో మృతిచెందింది. దీంతో వైఎస్ఆర్ బీమా చెక్కును ఆమె కుటుంబానికి అందజేశారు. అనంతరం గరికిపేట మాజీ సర్పంచి గుంటమాని రాజబాబు భార్య ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కొండగుంపాం వార్డు సభ్యులు పతివాడ రాజారావు మాతృ మూర్తి ఇటీవల స్వర్గస్థులయ్యారు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే టెక్కలి నాయకులు రాజినాయుడు తమ్ముడు మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచులు గుంటమాని ఉమామహేశ్వరరావు, పతివాడ అప్పన్న, కర్రోతు వెంకటరమణ, నాయకులు మహంతి పైడినాయుడు, అట్టాడ కనకారావు, వాళ్లె అప్పలనాయుడు పాల్గొన్నారు.

నష్టపోయిన భూమికి పూర్తి పరిహారం ఇవ్వాలి

విశాఖ-రాయపూర్ హైవే పనులను అడ్డగించిన రైతులు, టీడీపీ నేతలు

విశాలాంధ్ర-జామి: విశాఖ-రాయపూర్ జాతీయ రహదారి నిర్మాణంలో సేకరించిన భూములకు తగిన పరిహారం ఇవ్వకుండా హైవే నిర్మాణదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జామి మండల టీడీపీ నేతలు మాజీ జెడ్పిటిసి బండారుపెదబాబు, మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రెడ్డి పైడిబాబులు ఆరోపించారు. రెడ్డి పైడిబాబుకు సంభ:దించిన భమిని హైవే నిర్మాణ దారులు కొంత వరకు తీసుకున్నారు. ఈభూమికి నిభంధన మేరకు మార్కెట్ ధరను ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ 70శాతం మొత్తాన్ని చెల్లించి మిగిలిన 30శాతం మొత్తాన్ని ఇవ్వకుండా నాన్చుడి వైఖరి అవలంబించారు. అయితే చాలా కాల యాపన చేసిన హైవే అధికారులు ఇప్పుడు పూర్తిగా చెల్లించాం అంతే వస్తుందని తిరిగి పైడిబాబుతో వాదనకు దిగుతున్నారు. ఈనేపద్యంలో దాదాపు వంద మందికి పైగా టీడీపీ కార్యకర్తలు, రైతులు అంతా కలిసి హైవే నిర్మాణ పనులను సంభందింత భూమిలో అడ్డుకున్నారు. ఈస్థలంను హైవేలో తీసుకోవడం వలన చాలా వరకు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నానని, అయినా అనుకున్న విదంగా ధర ఇవ్వకుండా ఇప్పుడు ఇవ్వని మొండికేస్తున్నారని పైడిబాబు ఆరోపించారు. దీనిపై స్పందించక పోతే ఆందోళనా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పెదపెంకిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర- బలిజిపేట: మండ లంలోని పెదపెంకి గ్రామంలో టీడీపి నియోజకవర్గ ఇం చార్జి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో బాబుషూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. పెదపెంకి గ్రామంలో ఇంచార్జికు ఘన స్వాగతం పలికారు .ఇంటింటికి వెళ్లి మినీ మేని ఫెస్టోను, మహిళల కోసం ఏర్పాటు చేయనున్న పథకాలు, మహాశక్తి తదితర కార్యక్రమాలు గూర్చి వివరించారు. నియోజక వర్గంలో రోజు రోజుకు అన్ని వర్గాల ప్రజలు నుండి స్పందన పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అరుకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పెంకి వేణుగోపాల నాయుడు, మాజీ ఎంపిపి పెంకి పార్వతమ్మ, ఐటిడిపి కోఆర్డినేటర్ బర్నాల సీతారాం, పార్వతీపురం మండల పార్టీ అధ్యక్షులు బోనుదేవి చంద్రమౌళి, కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, క్లస్టర్. గుల్ల బాబ్జి, సాధు రాంబాబు, పోల సత్యనారాయణ, పెంకి రామ్మోహన రావు,గుల్ల జనార్దన రావు, యువగళం పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు ఢీ : యువకుడికి తీవ్ర గాయాలు, కెజిహెచ్ కి తరలింపు

విశాలాంధ్ర- శృంగవరపు కోట: అల్లూరి సీతారామ రాజు జిల్లా, అనంతగిరి ప్రధాన రహదారిపై ఎస్.కోట వస్తున్న బస్సు ఢీకొట్టడంతో విశాఖ జిల్లా గోపాల పట్నంకి చెందిన డి.సాయి కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తికి ఎస్.కోటలో శని వారం ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖ కెజిహెచ్ కు తరలించారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బైకుపై నుండి జారిపడి గాయాలు

శృంగవరపుకోట: విశాఖ జిల్లా సింహాచలంకి చెందిన నితిన్(20) అనే యువకుడు అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం, చిలకలగడ్డ గ్రామ సమీపంలో బైక్ పైనుంచి జారిపడి తలకి తీవ్ర గాయం కావడంతో 108లో ఎస్.కోట సిహెచ్సికి శనివారం తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు : రూరల్ సిఐ తిరుపతిరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ రూరల్ : పోలీసు స్టేషనులో ఈ నెల 6న నమోదైన కేసులో చోరికి పాల్పడిన బొందిలి దిలీప్ కుమార్ (ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అరెస్టు చేసి, అతని వద్ద నుండి చోరీ చేసిన 8 తులాల బంగారు ఆభరణాలను తిరిగి రికవరీ చేసినట్లుగా రూరల్ సర్కిల్ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను రూరల్ సిఐ టివి తిరుపతిరావు వెల్లడించారు. విజయనగరం మండలం ద్వారపూడి గ్రామ పంచాయతీ వినాయక్ నగర్ లో నివాసం ఉంటున్న ఈర్ల హిమమణి, ఆమె భర్త సూర్య ప్రకాష్ ప్రభుత్వ టీచర్లుగా పని చేస్తూ ఈనెల 6న యధావిధిగా స్కూల్ కు వెళ్లిపోయినట్లు, మధ్యాహ్నం భోజనం సమయంలో హిమ మణి ఇంటికి వచ్చి, ఇంటిలో గల 8తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, రూరల్ ఎస్ఐ గణేష్ దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో రూరల్ సిఐ టివి తిరుపతిరావు ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ గణేష్ మరియు ఇతర పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి, దర్యాప్తు చేపట్టారు. విచారణలో వారి ఇంటి ఎలక్ట్రికల్ పనులను గతంలో చేసిన కాలిఘాట్ కాలనీకి చెందిన బొందిలి దిలీప్ కుమార్ ఫిర్యాదిదారులు లేని సమయంలో నవంబరు 6న ఇంటికి వచ్చినట్లుగా గుర్తించి, నవంబరు 11న దిలీప్ కుమార్ ను అదుపులోకి తీసుకొని, విచారణ చేయగా స్కూల్ కు వెళ్ళే సమయంలో సీక్రెట్ గా ఇంటి తాళాలు పెట్టే ప్రాంతం నుండి తాళాలు తీసి, ఇంటి తాళాలు తెరిచి, బీరువాలో గల 8 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లుగా అంగీకరించినట్లుగా సిఐ టివి తిరుపతిరావు తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన రూరల్ ఎస్ఐ గణేష్, కానిస్టేబుళ్లు కే.రామ్మోహన్, బి.గౌరీ, వి.రామకృష్ణ మరియు ఇతర సిబ్బందిని రూరల్ సిఐ టివి తిరుపతిరావు అభినందించారు.

సీతంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ విజయనగరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అనేది ప్రాథమిక హక్కు అని దీనిని ప్రతి విద్యార్థి సక్రమమైన పద్ధతిలో నేర్చుకుని భావితరాలకు ఉపయోగకరంగా ఉండాలని తెలిపారు. కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి ఒక శక్తిగా మారాలంటే దానికి విద్య అనేవది ఒక ఆయుధంగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ సమాజం ఎదుగుదలలో విద్యార్థి మరియు విద్య అనేవి ప్రధాన భూమిక గా పోషిస్తాయని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో నవభారత నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో ఉత్తమ వక్తలకు ముఖ్యఅతిధి డాక్టర్ శ్రీకుమార్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి డాక్టర్ లెంక సత్యవతి, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ భవనానికి నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే శంబంగి కి సత్కారం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో నూతనంగా నిర్మించబోయే కోర్టు కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ భవనానికి ప్రభుత్వం నుంచి 31.20 కోట్లు నిధులు విడుదలయ్యాయి.ఇటీవల బొబ్బిలి బార్ అసోసియేషన్ సభ్యులంతా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చొరవతో జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ ద్వారా విజయవాడలో సీఎం జగన్మోహన్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. దానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనువెంటనే స్పందించి నిధులు మంజూరు చేసారని తెలిపారు.కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో బొబ్బిలి బార్ అసోసియేషన్ సభ్యులంతా సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే శంబంగిని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కందాపు ప్రసాదరావు, అమరాపు రామకృష్ణ, మజ్జి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

వేపాడ మీదుగా ఆర్టీసి బస్సులు నడపాలి

విశాలాంధ్ర-వేపాడ: జిల్లా మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ఇచ్చిన హామీ మేరకు వేపాడ మీదుగా ఆర్టీసి బస్సులు నడిపి మండల ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని మండల మాలమహానాడు అధ్యక్షులు దేబార్కి కిరణ్ డిమాండ్ చేసారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రి బొత్స వేపాడ నుంచి అటు విజయనగరం, ఇటు విశాఖకు అనువైన వేళల్లో బస్సులు నడపాలని ఇప్పటికే ఆర్టీసి అధికారులను ఆదేశించినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గతంలో ఎస్ కోట నుంచి అనకాపల్లి, చోడవరం ప్రాంతాలకే కాకుండా కాకినాడ వరకు బస్సులు నడిపే వారని కిరణ్ గుర్తు చేసారు. రోడ్డు సౌకర్యం బాగులేని రోజుల్లోనే బస్సులు తిప్పిన ఆర్టీసి అధికారులు ఇపుడు సోంపురం -ఆనందపురం రోడ్డు విస్తరణ పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నందున బస్సుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు ఉండే పరిస్థితి లేనందున బస్సుల పునరుద్ధరణ వెంటనే జరగాలన్నారు. వేపాడ నుంచి విశాఖకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లోను, వేపాడ నుంచి విజయనగరం వరకు రెండు పూటలా బస్సులు నడిపితే సర్వీస్ బాగుంటుందన్నారు. కేవలం ఎస్ కోట డిపో నుంచే కాకుండా విశాఖ నుంచి సిటీ బస్సులు నడిపితే ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులతో పాటు కూలీలకు, ప్రజలకు అనువుగా ఉంటుందన్నారు. అలా చేయగలిగితే ఎస్ కోట -ఆనందపురంల మధ్య ప్రత్యేక బస్సులు నడపాల్సిన అవసరం ఉండదన్నారు.ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు, పాలకులు స్పందించి జిల్లాలోనే వెనుకబడి ఉన్న వేపాడ మండలానికి బస్సుల సౌకర్యం కల్పించి రవాణాపరంగా మండలాభివృద్ధికి బాటలు వేయాలని మండల మాలమహానాడు అధ్యక్షులు దేబార్కి కిరణ్ కోరారు.

మతోన్మాద పార్టీలకు మద్దతు తెలపొద్దు : సీపీఎం

విశాలాంధ్ర-రామభద్రపురం: మతోన్మాద పార్టీలకు ప్రజలు మద్దతు తెలపవద్దని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు శంకర్రావు అన్నారు. శనివారం మండలంలో రామభద్రపురం, తారాపురం, కొట్టక్కి, రొంపిల్లి, బూసాయావలసా, వారికి తోట, తదితరు గ్రామాలలో సిపిఎం ప్రజా రక్షణ బేరి కార్యక్రమం పేరుతో ప్రచారణ జరిపి ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై తెలియపరుస్తున్నామని అన్నారు. కేంద్రంలో బిజెపికి రాష్ట్రంలో, వైసీపీకి మద్దతు తెలిపితే నిత్యవసరుకులు ప్రజలకు అందుబాటులో ఉండవని దేశాన్ని రాష్ట్రాన్ని కార్పొరేట్ శక్తులు చేతుల్లో పెట్టేస్తారని ఎద్దేవా చేశారు. సామాన్య మానవులు నిత్యవసర వస్తువులు కొనలేక విలవిలాడుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మతోన్మాదం పెరిగిపోయిందని అన్నారు. కొన్ని రాష్ట్రాలలో మహిళలను రోడ్లమీద నగ్నంగా నడిపించిన ఘనత బిజెపి ప్రభుత్వానీ దేనిని మునుపేన్నడు ఇలాంటి ఘటనలు చూడలేదని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అలాంటి ప్రభుత్వాలను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి నాయకులను గద్దెదించ వలసిన సమయం వచ్చిందని అన్నారు. ప్రజలు పనులు లేక వలసలు వెళ్లి అర్థాకులతో అలమటిస్తూ ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క బాగోగులను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కంపెనీలు మూతపడుతుంటే ప్రభుత్వాలు వాటిని జరిపించకుండా కాలయా పనచేసి కార్మికులకు పని లేకుండా చేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఎం నాయకులు బలసా శ్రీను, గౌరీ, గోపాలు తదితరులు పాల్గొన్నారు.

జనసేనతోనే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: జనసేనతోనే నిరుద్యోగ యువతికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి లోకం మాధవి చెప్పారు. నెల్లిమర్ల మండలం కొత్తపేట, టొంపలపేటలో శనివారం రాత్రి మన ఊరులో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డిగ్రీ చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవని, వీధి దీపాలు వెలగడం లేదని, పథకాలు అమలులో వివక్ష చూపుతున్నారని లోకం మాధవి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సువ్వాని రమణ, గోవింద్, లోకేష్, మోహన్, నారాయణ రావు, సత్తిబాబు పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గజపతినగరం : ఆశయ సంస్థ మరియు రూరల్. లైబ్రరీ వారి ఆధ్వర్యంలో జరుగుతుంది అని అ సంస్థ అధ్యక్షుడు. రెడ్డి రమణ తెలిపారు. శనివారం నుండి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మండలంలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో జరుపబడును అని ఆశయ సంస్థ మరియు ఆశయ రూరల్ లైబ్రరీ, మొబైల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో జరుగుతుంది అని అధ్యక్షుడు రెడ్డి రమణ మీడియా ప్రతినిధులకు తెలియజేసారు. అయన మాట్లాడుతూ జి.అగ్రహారంలో ప్రజా గ్రంథాలయం ప్రారంభం అనంతరం ర్యాలీ నిర్వహించబడును. 15.11.2023నాడు. పుస్తక ప్రదర్శన అనంతరం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించబడును. 16న కవి సమ్మేళనం దేశ నాయకులు పై అవగాహన సదస్సు, 17న మెట్టపల్లి గ్రామంలో గ్రంథాలయం పై అవగాహన సదస్సు మరియు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 18న శాఖ గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ మీద అవగాహన సదస్సు, 19న అలజంగి గ్రంథాలయంలో ప్రతిభ పోటీలు నిర్వహించ బడు ను. 20న ము గింపు ఉత్సవాలు నిర్వ హించ బడును. ఈ కార్యక్రమం లో వుంటావని అధ్యక్షులు రెడ్డి రమణ తెలి పారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు. శ్రీను, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

స్థాపితం : 1952

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలో ఈ క్రింది మండలాల్లో కంట్రిబ్యూటర్లు కావలెను.

అర్హతలు : అభ్యర్థులు సమకాలీన అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు కనీసం ఇంటర్ చదివి ఉండాలి.

విజయనగరం జిల్లాలో కావల్సిన ప్రాంతాలు :

బాడంగి, గజపతినగరం రూరల్, కొత్తవలస రూరల్ బొండపల్లి, విజయనగరం రూరల్/అర్బన్, విజయనగరం క్రైం, బొబ్బిలి రూరల్, రాజాం, రాజాం రూరల్, నెల్లిమర్ల రూరల్.

ఆసక్తిగల అభ్యర్థులు దిగువ నెంబర్‌కు సంప్రదించగలరు.

9618320716

పార్వతీపురం మన్యం జిల్లాలో కావల్సిన ప్రాంతాలు :

జియ్యమ్మవలస, సాలూరు టౌన్, వీరఘట్టం, భామిని బలిజపేట, పార్వతీపురం కలెక్టరేట్, పార్వతీపురం రూరల్

ఆసక్తిగల అభ్యర్థులు దిగువ నెంబర్‌కు సంప్రదించగలరు.

9441058743

పార్వతీపురం మన్యం

జట్టు ఆశ్రమాన్ని సందర్శించిన బోనెల

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలోని జట్టు ఆశ్రమాన్ని టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర శనివారం సందర్శించారు. అక్కడ ఉన్న సిబ్బందిని పరిచయం చేసుకొని, జట్టు సిబ్బంది సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై చేస్తున్న ప్రయత్నాలు పరిశీలించారు.పార్వతీపురం మున్సిపాలిటీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై జట్టు ఆశ్రమంతో కలసి అవగాహన సదస్సు కల్పించాలని, దీనికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.అదేవిధంగా డంపింగ్ యార్డ్ రహిత పార్వతీపురంకొరకు రీయూజ్, రీసైకిల్ మరియు రెడ్యూస్ అనే కొత్త విధానాలతో కార్యచరణను రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు నిర్వాహకులు పద్మజ, సిబ్బందితో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శబరిమల, పంచారామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కార్తీక మాసం సందర్భంగా ఈనెల19, 26 డిసెంబర్ 3,10 తేదీలలో ఒకే రోజులో పంచారామ క్షేత్రాలను దర్శించుకునేలా పార్వతీపురం డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపడం జరుగుతుందని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్, జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు. ఈ బస్సు సర్వీసులు ప్రతి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు డిపోలో బయలుదేరుతాయని సోమవారం ఉదయం అమరావతి (అమరేశ్వరుడు) భీమవరం(భీమేశ్వరుడు) పాలకొల్లు (క్షీర రామలింగేశ్వరుడు) ద్రాక్షారామం (భీమలింగేశ్వరుడు) సామర్లకోట (కుమార లింగేశ్వరుడు) లను దర్శించుకునేలా అల్ట్రా డీలక్స్ బస్సు సర్వీసు నడపబడుతున్నాయని ఈ ప్రత్యేక బస్సు సర్వీసులకు 2150 రూపాయలు గా చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం పార్వతీపురం డిపో నుంచి శబరిమలకు ఆరు రోజులు యాత్రలో భాగముగా కాణిపాకం, శ్రీపురం, అరుణాచలం, పలని శబరిమల, మధురై, కంచి, తిరుపతి,విజయవాడ యాత్రలకు గాను సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ సర్వీసులు నడపబడుతున్నాయని ఈ సర్వీసులకు లగ్జరీకి మనిషి ఒక్కటికి 7300 రూపాయలు, అల్ట్రా డీలక్స్ సర్వీసులకు 7200 చొప్పున చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా టూర్ ప్యాకేజీకి వారి కోరిన రోజులలో బస్సు మొత్తం బుక్ చేసుకుని వెళ్లే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆసక్తిగల భక్తుల కోసం అడ్వాన్స్ రిజర్వేషన్ కొరకు 73 82 83 49 04 ఫోన్ నెంబర్లను సంప్రదించి టికెట్ రిజర్వేషన్ చేసుకోవచ్చని అంతేకాకుండా ఏపీఎస్ఆర్టీసీ ఆన్లైన్ లో కూడా టికెట్ రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కొరకు 73 82 92 41 03 99 59 22 56 21 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు.

బస్ యాత్ర విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

ఎమ్మెల్యే అలజింగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం: శుక్రవారం పార్వతీపురం శాసనసభ నియోజక వర్గంలో జరిగిన సామాజిక సాధికారిత యాత్ర (బస్ యాత్ర) ను శతశాతం విజయవంతం చేసిన నియోజకవర్గంలోని మూడుమండలాలతోపాటు పార్వతీపురం పురపాలక సంఘం ప్రజలకు, వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే అలజింగి.జోగారావు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.నియోజక వర్గంలో బస్ యాత్రకు విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్తకు,రాష్ట్ర మంత్రులకు, జెడ్పీ చైర్మన్,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లకు, రాష్ట్ర, జిల్లా నేతలకు సీతానగరం మండలంలోని లచ్చయ్యపేటనుండి సమావేశంజరిగిన పార్వతీపురం పాతబస్టాండ్ వరకు అడుగడుగున నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికిన సందర్భం గొప్పదని తెలిపారు. ఎన్నడూ లేనివిధంగా సామాజిక సాధికారిత యాత్ర సమావేశానికి 30వేలమందికిపైగా జనాలు తరలి రావడంతోపాటు మీటింగు పూర్తయ్యేవరకు ఉండి విజయవంతం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గత వారంరోజులుగా తనతో పాటు కష్టపడి పనిచేసిన ప్రతీఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట నుండి పార్వతీపురం పాత బస్టాండ్ వరకు, సభాస్థలి వద్ద ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయడంతోపాటు, పట్టణం నుంచి తిరిగి వెళ్ళిపోయేవరకు సహకరించిన జిల్లా పోలీస్ యంత్రాంగంకు కూడా కృత్ఙతలు తెలిపారు.

భగవాన్ బిర్సాముండా 149 వ జయంతి వేడుకలు

ఉప ముఖ్యమంత్రి రాజన్న దొరకు మన్యం ఏజెఏస్ ఆహ్వానం

విశాలాంధ్ర-సాలూరు టౌన్: భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి వేడుకలకు ఆదివాసీ లందరూ కలిసి విజయవంతం చెయ్యాలి అని ఏజేఏసి చైర్మన్ కొండ గొర్రి ధర్మారావు పిలుపు నిచ్చారు. శనివారం ఆదివాసి సదస్సుకు ఉప ముఖ్యమంత్రి పీడికి రాజన్న దొరకు ఆయన నివాసం వద్దకు వెళ్లి ముఖ్యఅతిథిగా ఏజేఏసి తరుపున ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొండ గొర్రి ధర్మారావు మాట్లాడుతూ పాడేరు లో ఈనెల నవంబర్ 14,15 తేదీల్లో జాతీయ ఆదివాసుల దినోత్సవం వేడుకలకు నివసిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానించారు. అలాగే ఆదివాసులకు ముఖ్యమైన హక్కులు నూతన అటవీ సంరక్షణ సవరణ చట్టం, ఉమ్మడి సంస్కృతులు, ఆదివాసుల సంస్కృతి గుర్తింపు పరిరక్షణ, ఇలా పలు ఎజెండాలపై వారితో చర్చించడం జరిగింది అని తెలిపారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర స్పందించి ఆదివాసులకు రావాల్సిన హక్కులపై ప్రభుత్వానికి వెల్లడిస్తానని వారికి అన్ని విధాల హక్కులు కల్పించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఆదివాసులకు జగన్ ప్రభుత్వం రక్షణగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం ఏజేఏసీ చైర్మన్ కొండగొర్రి ధర్మారావు గారు, వైస్ చైర్మన్ కొండగొర్రె ఉదయ్ కుమార్, వైస్ చైర్మన్ మజ్జి నారాయణరావు, సెక్రటరీ జై సింహ, సాలూరు ఏజెఏసి ప్రెసిడెంట్ నిమ్మక అన్నారావు, సీతారాం, పరమేశు పాల్గొన్నారు.

పురంధేశ్వరి పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కురుపాం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పార్వతీ పురం మన్యం జిల్లా పర్యటనను నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ గిరిజన మోర్చా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్ కోరారు. శనివారం జియమ్మవలస మండలం వనిజలోఆ పార్టీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మక జయరాజు మాట్లాడుతూ ఈనెల 27న పురందరేశ్వరి జిల్లా పర్యటన భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లాకి వస్తున్నారని బూత్ కమిటీ సభ్యులు మోర్చా కమిటీ సభ్యులు మండల స్థాయి నాయకులు అందరూ రావాలని పిలుపునిచ్చారు. నడుకూరు దూళికేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర -సీతానగరం: మండలం లోని కాసాపేట గ్రామ సచివాలయం ను ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి బూడి ముత్యాల నాయుడు, టీటీడీ పాలక మండలి అధ్యక్షుడు వైవి సుబారెడ్డిలు ప్రారంభం చేశారు. సామాజిక సాధికారిత యాత్రకు విచ్చేసిన సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.దీనిలో బాగంగా సిద్దంగా ఉన్న కాసాపేట సచివాలయం ప్రారంభం చేపట్టారు. గ్రామ సచివాల యంలను ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతీ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్వరాజ్ నిర్మాణం సచివాలయంల ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్న దొర, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జోగారావు, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టి రాజు, ఎంపిడిఒ కృష్ణ మహేష్ రెడ్డి, ఈఓపిఆర్డీ వర్మ, పంచాయతీ రాజ్ శాఖ జేఈ చంద్రమౌళి, ఆర్డబ్ల్యుఎస్ జేఈ పవన్, కాసాపేట పంచాయతీ సర్పంచ్ తేలు ధనంజయమ్మ సత్యం మాస్టారు, సెక్రటరీ పిల్లిమురళి, గ్రామ రెవెన్యూ అధికారి, నాయకులు, ప్రజలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మన్యంలో శాంతిభద్రతలు పరిరక్షించాలి

విశాఖ రేంజ్ డిఐజి సరివెళ్ల హరికృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట: పోలీస్ స్టేషన్ ను విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ సందర్శించి స్టేషన్ పరిసరాలను, రికార్డ్స్ ను, కేస్ ఫైల్స్ ను తనిఖీ చేశారు. అలాగే మన్యంలో శాంతిభద్రతను పరిరక్షించాలని అదేవిధంగా సిబ్బంది తో మాట్లాడి సిబ్బంది యొక్క వెల్ఫేర్ గురించి తెలుసుకున్నారు. యువత మంచి మార్గంలో నడిచి ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు, సిబ్బందికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంకు మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , పాలకొండ డి.ఎస్.పి జీవి కృష్ణా రావు, పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. మురళీధర్, సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటరావు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నిరాశ జనకంగా నిబంధనలు

జూమ్ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూనే, దీనికి విధించిన నిబంధనల పట్ల ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమావేశం అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం ఉదయం రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ జూమ్ సమావేశం నిర్వహించింది. వివిధ జిల్లాల నాయకుల అభిప్రాయాలను, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టుల భాగస్వాముల్లో, ఎవరైనా ఉద్యోగం చేస్తే స్థలం ఇవ్వరాదని నిబంధన విధించడం సరికాదన్నారు. గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం ద్వారా ఇళ్లస్థలం లేదా ఇల్లు పొందిన వారికి తాజా జీవో ప్రకారం స్థలం ఇవ్వరాదని నిర్ణయించడం కూడా సబబు కాదన్నారు. ఎప్పటికీ ఇల్లు ఉన్నవారికి స్థలం ఇవ్వకూడదనే నిర్ణయం కూడా సరైనది కాదని, తాత తండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన ఇళ్లల్లో కొందరు జర్నలిస్టులు నివసిస్తున్నారని గుర్తు చేశారు. దారిద్ర రేఖ దిగువన ఉన్న వారి కోటాలో, స్థలాలు, ఇల్లు పొందిన వారిని కూడా అనర్హులను చేయడం అన్యాయం అన్నారు. అటువంటి వారికి జర్నలిస్టులుగా వాటిని మంజూరు చేయలేదన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. తాజాగా, కేటాయించిన మూడు సెంట్లు స్థలం విలువలో 40 శాతం డబ్బు జర్నలిస్టుని చెల్లించాలని అనడం, పదేళ్లలో ఆ స్థలంలో ఇల్లు నిర్మించకపోతే స్వాధీనం చేసుకుంటామని అనడం అన్యాయం అన్నారు. 40 శాతం డబ్బు చెల్లించిన తర్వాత ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయవలసిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రకటించిన నవరత్నాల మేనిఫెస్టోలో, జర్నలిస్టులకు ఇల్లు అన్నారు. తప్ప అక్రిడేషన్ అన్న పదం వాడలేదని గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన స్థలాలను చాలా మంది అవసరాలకు, ఇబ్బందుల కోసం అమ్ముకున్నారని, అటువంటి వారికి కూడా ఈసారి స్థలాలు ఇవ్వకూడదనడం మానవతా కోణంలో సరికాదన్నారు. ప్రస్తుత అక్రిడిటేషన్ పాలసీలో ఎన్నో లోపాల వల్ల, అర్హులైన చాలామంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లభించలేదని గుర్తు చేశారు. ప్రత్యేకంగా చిన్న, మధ్యతరహా పత్రికలకు, స్థానిక ఛానల్స్ కు అన్యాయం జరిగిందని చెప్పారు. డెస్క్ జర్నలిస్టులకు చాలా ఏళ్లు అక్రిడేషన్ ఇవ్వలేదని గుర్తు చేస్తూ, సుదీర్ఘకాలం పనిచేసే రిటైర్ అయిన సబ్ ఎడిటర్లకు కూడా, న్యాయం చేయాలని కోరారు. సమావేశపు తీర్మానాలతో రాష్ట్ర మంత్రులకు, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

16న కళ్యాణ్‌రామ్‌కు పత్రికాదినోత్సవ పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగే జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో అనకాపల్లికి చెందిన సీనియర్ పాత్రికేయులు కాండ్రేగుల కళ్యాణ్‌రామ్‌కు జాతీయ పత్రికా దినోత్సవ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. 1964 డిసెంబర్ 22వ తేదీన జన్మించిన కళ్యాణ్‌రామ్ 40 ఏళ్లుగా పాత్రికేయునిగా, సంపాదకునిగా సేవలందిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బిల్లలవలస విద్యార్థినిలు

విశాలాంధ్ర-మెరకముడుదాం: మెరకముడిదాం మండలం బిల్లలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. బాస్కెట్ బాల్ జిల్లా స్థాయి పోటీల్లో పదోతరగతి చెందిన, బూర లావణ్య పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 17, విభాగంలో ఎంపికైనది. త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలకు బయలుదేరుతుంది. ఈనెల 7న నెల్లిమర్ల మండలం అలుగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ అండర్ 14 విభాగంలో కన్నూరి పావని రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైనది. త్వరలో తిరుపతిలో జరగబోవు పోటీలకు రాష్ట్రస్థాయి పోటీలలో వీరిద్దరూ పాల్గొంటారని. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటరమణ తెలియజేశారు. వీరిద్దరి పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వర్మ రాజు గారు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

చీపురుపల్లిలో జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం

విశాలాంధ్ర-చీపురుపల్లి: గ్రామ సచివాలయం రామాంజనేయ కొలనీ లో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న విజయ నగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ శనివారం చీపురుపల్లి పట్టణంలో సచివాలయం 2 పరిధిలో నిర్వ హించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో పాల్గొని పార్టీ పైలాన్ జెండా ను ఆవిష్కరించిన విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ చీపురుపల్లి మండల పార్టీ నాయ కులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, చీపురుపల్లి సర్పంచ్ సుధారాణి పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు, ఎంపీటీసీలు కోసిరెడ్డి రమణ, కోరుకొండ దాలయ్య, జేఏసీ కన్వీనర్ సువ్వాడ అప్పలనాయుడు గారు పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణ, సువ్వాడ శ్రీను,యాగాటి పద్మావతి,పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో "మైనారిటీస్ వెల్ఫేర్ డే" నిర్వహించి, మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ సిఐ ఈ. నర్సింహమూర్తి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ సిఐ ఈ. నర్సింహమూర్తి మాట్లాడుతూ-స్వాతంత్ర్య సమర యోధుడుగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం అజాద్ 11 సంవత్సరాలు నిర్విరామంగా పని చేసి, జాతీయాభివృద్ధికి, విద్యారంగాన్ని బలోపేతంచేసేందుకు విశేషంగా కృషి చేసారన్నారు. అటువంటి మహనీయుని జన్మ దినాన్ని "జాతీయ విద్యా దినోత్సవం" గాను "మైనారిటీస్ వెల్ఫేర్ డే" గాను నిర్వహించుకుంటున్నామన్నారు. తొలి విద్యాశాఖామంత్రిగా మౌలానా అబుల్ కలాం అజాద్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అటువంటి మహనీయునుడును స్మరించుకోవడం భారత పౌరులుగా మనందరి కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమణమూర్తి, ఎన్. గోపాల నాయుడు, ఎస్ఐ వాసుదేవ్, ఆర్.ఎస్.ఐలు నారాయణరావు, రామకృష్ణ, నీలిమ, ప్రసాదరావు, కేశవరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

26న రామనారాయణంలో కార్తికదీపోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారా యణంలో ఈనెల 26వ తేదీన కార్తికదీపోత్సవం నిర్వహించ నున్నట్లు ఎన్సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ తెలిపారు .26వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ధనస్సు ఆకారంలో 1,116 మంది మహిళా భక్తులతో కార్తికదీపోత్సవం నిర్వహిస్తామని అన్నారు .మిగిలిన భక్తులంతా తిలకించవచ్చని పేర్కొన్నారు .ఉచితంగా పాసులు కావలసినవారు 7013667600,9347017144 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలి

బొద్దాంలో సిపిఎం నేత చల్లా జగన్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-వేపాడ: పాలస్తీనాలో ఉన్న గాజా ప్రాంతాన్ని సర్వ నాశనం చేస్తున్న ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని సిపిఎం నేత చల్లా జగన్ డిమాండ్ చేశారు. శనివారం బొద్దాంలో నియోజకవర్గం ముస్లిం పెద్దలు, స్థానికులతో, ప్లే కార్డులతో నిరసన కార్యక్ర మం చేపట్టారు. ఇజ్రాయిల్ అమెరికా అండతో పాలస్తీనాలో ఉన్న గాజా ప్రాంతాన్ని రాకెట్ దాడులతో నేలమట్టం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దాడుల వల్ల నిరుపేద ముస్లిం సంస్థలు, ముస్లింలే లక్ష్యంగా మరణ మృదంగం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో చిన్నపిల్లలు , వృద్ధులు విద్యార్థులు వేల సంఖ్యలో మరణిస్తున్నారని, లెక్కలేనన్ని శవాలు శిబిలాలు కింద దొరుకుతున్నాయని, ఈ మారణకాండకు కారణమైన ఇజ్రాయిల్ దృహంకారాన్ని ప్రజానీకమంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు,. ఐక్యరాజ్యసమితి జోక్యంచేసుకొని దాడులను ఆపాలని ఇజ్రాయులను హెచ్చరించినా అమెరికా అండతో మారణకాండ అగడంలేదన్నారు.రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణ సృష్టించి ఆయుధాలు అమ్ముకొని వ్యాపారం చేయడమే అమెరికా లక్ష్యం అన్నారు.యుద్ధం జరిగి రెండు దేశాలు నష్టపోతే ఆ దేశాలను సాయం పేరుతో అమెరికా ఆధీనంలో ఉంచుకుంటుందన్నారు. అమెరికా సామ్రాజవాద కాంక్షకు గతం లో పాలస్తీనా అధ్యక్షులు యాసర్ ఆఫారత్, సద్దాం హుస్సేన్లు బలి కావలసి వచ్చింది అన్నారు.భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నరనరాన జీర్ణించుకుని ఉన్న ముస్లిం వ్యతిరేకత నేపథ్యంలో ఇజ్రాయిల్ కు మద్దతు ఇవ్వకుండా ఇరు దేశాల మధ్య శాంతిచర్చల ద్వారా దాడులు నివారణకు భారతదేశం పాత్ర పోషించాలన్నారు.ఆధునిక విజ్ఞానం తంతరించుకున్న ఈ నేపథ్యంలో యుద్ధాల వలన ప్రాణనష్టమే కాకుండా దేశాలకు దేశాలు నష్టపోయే ప్రమాదం ఉందని అటువంటి నేపథ్యంలో యుద్ధాలు, దాడులు సరికాదన్నారు. తక్షణమే గాజాపై దాడులు ఆపాలని నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చల్లా జగన్తో పాటు సిపిఎం నాయకులు చలుమూరి శ్యాం, ముస్లిం పెద్దలు అబ్దుల్లా, బుడాతో పాటు మత పెద్దలు, జామి , ఎస్ కోట , లక్కవరపుకోట, వేపాడ , కొత్తవలస మండలాల ముస్లింలు హాజరయ్యారు.

ధర్మవరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ అధ్యాపకులు రహీం షేక్ లాల్, ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి (సతీష్ మాస్టర్), అరసాడ సురేంద్రనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది కార్యదర్శి వి ఈ సత్యనారాయణ, ఉపాధ్యాయులు వానపల్లి రమేష్, ఎల్వి సత్యనారాయణ, చిప్పాడ శ్రీనివాసరావు మరియు విద్యార్థులు కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రహీమ్ షేక్ లాల్ మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా, జాతీయ మైనార్టీ దినోత్సవం గా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి ఈ సత్యనారాయణ, వానపల్లి రమేష్, ఎల్ వి సత్యనారాయణ, చిప్పాడ శ్రీనివాసరావు, అధ్యాపకులు రహీం షేక్ లాల్, మూర్తి (సతీష్ మాస్టర్) అరసాడ సురేంద్రనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధిచేకూర్చడమే జగనన్న ప్రభుత్వ ఆశయం

- ఈ ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు రూ.1260కోట్ల లబ్ధి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే జగనన్న ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఎస్.కోట-3 సచివాలయం పరిధిలో పల్లెనిద్ర అనంతరం వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ముఖ్య నాయకులుతో కలసి పురసాకారి జంక్షన్ వద్ద ఉన్న టీ దుకాణంలో అల్పాహారం సేవిస్తూ అక్కడ ఉన్న ప్రజలతో ఎమ్మెల్యే కడుబండి మమేకమయ్యారు. వాళ్ళ జీవన శైలిలో కలిసిపోతూ సామాన్య ప్రజల జీవన శైలిని అనుసరించి అక్కడి వారి సమస్యలను తెలుసుకుంటూ ఈ ప్రభుత్వంలో జరిగిన మేలును ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి ఇంటింటికి తిరుగుతూ ఆంధ్ర రాష్ట్రానికి జగనే మళ్లీ ఎందుకు కావాలి అనే నినాదం తాలూకా సారాంశాన్ని లబ్ధిదారులకు వివరించారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వలన నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు నేరుగా ఆన్లైన్ ద్వారా రూ.1260కోట్ల లబ్ధి చేకూరిందని, ఆఫ్ లైన్లో కూడా లబ్ధి కలిగిందని గుర్తు చేశారు. అలాగే నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు వంటివి పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రంథాలయాలు ఇలా ఎన్నో కార్యాలయాలు అందుబాటులోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులకు, టైలర్లకు, డ్రైవర్లకు, వృత్తి పని చేసుకునే వారికి ఇలా అందరికీ మేలు చేకూరిందన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను వాళ్లకు తెలియజేస్తూ స్వయంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ జగన్ తాలూకా కరపత్రాలను పంచుతూ గ్రామస్తులతో మమేకం అయ్యారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అప్పట్లో మ్యానిఫెస్టోను వెబ్ సైట్ నుండి మాయం చేసి గ్రాఫిక్స్ తో కాలక్షేపం చేసిందని విమర్శిం చారు. మళ్లీ లేనిపోని హామీలతో మీ ముందుకు టీడీపీ నేతలు వస్తారని, వారిని మీ హయాంలో ఏం చేశారో నిలదీ యాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, వార్డు సభ్యులు యలమంచిలి అప్పారావు, మజ్జి శేఖర్, కోసూరి భారతి, పాపారావు, నాయకులు దాన్ రమణ, మోపాడ సిద్ధూ, ఖాన్ సాబ్, సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, మంచిన కోటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర-చీపురుపల్లి : భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. భారతదేశ మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దీనిని జరుపుకుంటారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రఖ్యాత రచయిత, కవి మరియు పాత్రికేయుడు అబుల్ కలాం గులాం ముహియుద్దీన్ నవంబర్ 11, 1888న జన్మిం చారు. చీపురుపల్లి జి.అగ్రహారం ప్రజా గ్రంథాల యాలం ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్ మరియు ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో అయన చిత్ర పటానికి నివాళులర్పించారు విద్యార్థులకు అయన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ 1947 నుండి 1958 వరకు దేశం యొక్క మొదటి విద్యా మంత్రిగా, అబుల్ కలాం ఆజాద్ 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్య కోసం వాదిం చారు, ఎందు కంటే ఇది పౌరులందరి హక్కు అని అతను నమ్మాడు. తరువాత, అతను 1935లో అలీఘర్ నుండి ఢిల్లీలో జామియా మిలియా ఇస్లామియాను స్థాపించాడు. ఐఐటీలు, ఐఐఎస్సీలు మరియు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఏర్పాటుకు సహకరించాడు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్, భారతదేశం యొక్క ఉన్నత విద్యా నియంత్రకం మరియు ఇతర విద్యా సంస్థల స్థాపనలో కీలక పాత్ర పోషించిన వారిలో ఆయన కూడా ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు

డాక్టర్ వరలక్ష్మి స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : నేటితరం విద్యార్థులకు పండుగలు వాటి విశిష్టతను తెలియజేయడానికి డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ వరలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ జరుపుకుంటున్నామని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి నడవడికతో కూడిన విద్యను నేర్చుకోవాలని, సమాజంలో అందరికీ ఉపయోగపడే మంచి పౌరులుగా నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల ఆటలు, పాటలు, రంగవల్లికలతో అందరినీ అలరించారు.

మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి

విశాలాంధ్ర-పార్వతీపురం: జనాబ్ మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరం నందు జనాబ్ మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి పురస్కరించుకొని మైనారిటీ వెల్ఫేర్ డే, జాతీయ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. అబుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మౌలానా అబుల్ కలాం అజాద్ సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.ఉమా మహేశ్వర రావు, సెక్షన్ ఆఫీసర్ శ్రీరామమూర్తి, మైనారిటీ ప్రతినిధి మహమ్మద్ అబ్దుల్ ఖుదుష్, క్రిస్టియన్ ప్రతినిదులు బిషప్ ఎన్. తిమోతి,ఎన్. సుధీర్ చంద్ర, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి కరాటేపోటీలు

పండుగ వాతావరణంలో జరిగిన కరాటే పోటీలు

విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన డిఈఓ ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర- సీతా నగరం: ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల 67వ కరాటే పోటీలు ముగిసాయి. పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతానగరం మండలంలోని జోగమ్మపేటలోని డాక్టరు బిఆర్ అంబేద్కర్ గురుకులం, ప్రతిభ పాఠశాల, కెజిబివి విద్యాలయాల ప్రాంగణంలో గత మూడురోజుల నుండి జరిగిన కరాటే పోటీలలో రాష్ట్రస్థాయి నుండి 460మంది క్రీడాకారులు పాల్గొన్నారని డిఈఓ ఎన్ ప్రేమ్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు, సూచనలు, సలహాల మేరకు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.జిల్లా విద్యాశాఖాధికారి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఎన్ ప్రేమ్ కుమార్ , జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వ రరావులు మాట్లాడుతూ అండర్ 14,17,19 బాలురు, బాలికలకు సంబందించి పెద్ద ఎత్తున క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రులు పెద్దఎత్తున వచ్చిపాల్గొనడంతో పండుగ వాతావరణం కనిపించిం దన్నారు. విజేతలకు జిల్లా విద్యా శాఖాదికారి ఎన్ ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చక్కగా క్రీడలను నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులైన పిడిలకు, పిఈటిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి,సర్పంచ్ కల్యంపూడి సింహాచలం, ఎంఈఓలు సూరి దేముడు, వెంకటరమణ, ప్రిన్సిపాళ్లు కె.ఈశ్వరరావు, పి.వెంకట నాయుడు, జె.సంధ్య, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడోంషన్ పిడిలు, పిఈటిలు డిటి గాంధీ, ఎం.వాసుదేవరావు, మజ్జి రామకృష్ణ, మండంగి మురళీ ముప్పాళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మర్షి స్వర్గీయ పత్రీజీ జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి స్వర్గీయ పత్రీజీ జన్మదినోత్సవ వేడుకలు శనివారం విజయనగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బిక్షమయ్య గురూజీ ఈ వేడుకలను ప్రారంభించగా, పిరమిడ్ సొసైటీ విజయనగరం జిల్లా అధ్యక్షులు జె.రామారావు జండా ఊపి శాఖాహార ర్యాలీని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం వద్ద ప్రారంభించారు. శాఖాహార ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రారంభమైన భారీ ర్యాలీ కోట జంక్షన్, మూడులంతర్ల జంక్షన్, గంటస్తంభం కూడలి మీదుగా ఎమ్మార్ కళాశాల నుంచి బాలాజీ జంక్షన్ మీదుగా తిరిగి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపానికి చేరుకుంది. ప్రతి ఒక్కరు శాఖాహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని, జీవహింస చేయరాదని పిరమిడ్ సొసైటీ సభ్యులు ఈ ర్యాలీలో నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షులు జె.రామారావు మాట్లాడుతూ స్వర్గీయ పత్రీజీ జన్మదినోత్సవ వేడుకలు ప్రతి ఏడాది జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో, ధ్యానం ప్రాముఖ్యత తదితర అంశాలను గురించి వివరించారు. ఈ ర్యాలీలో పిరమిడ్ మాస్టర్లు జె.శ్రీనివాసరాజు, వంశీ, రామకృష్ణారెడ్డి, గురుమూర్తి, తులసి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం గరుగుబిల్లి యూనిట్లో యాడికి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త ఎలకల శంకర్రావు క్షేత్రంలో ఉత్తరాంధ్ర రీజనల్ అధికారి కె. ప్రకాష్ గారి ప్రయోగం చేయడం జరిగింది. ఈ రైతు శాస్త్రవేత్త తన యొక్క రెండు క్షేత్రములలో రెండు విధములుగా నాట్లు వేశారు ఒకటవ విధానం వరసకు వరసకు మధ్య 40 సెంటీమీటర్లు మరియు కుదుర్లు మధ్య దూరము కుదుర్ల మధ్య 40 సెంటీమీటర్లు. ఈ క్షేత్రము రైతు శాస్త్రవేత్త యొక్క ఏ గ్రేడ్ మోడల్ లో ఉన్నది. దీని పక్కనే ఉన్న తన యొక్క వేరొక క్షేత్రంలో రెండు వరుసల మధ్య 30 సెంటీమీటర్లు మరియు రెండు కుదుర్ల మధ్య కూడా 30 సెంటీమీటర్ల చొప్పున నాటడం జరిగింది. అయితే 30ఐ30 సెంటీమీటర్లు దూరంలో నాటిన క్షేత్రములో ఖర్చు కంటే 40ఐ40 సెంటీమీటర్లు దూరంలో నాటిన క్షేత్రము లో తక్కువ విత్తనము వినియోగించడం జరిగినది తక్కువ శ్రమ అయినది, ఎటువంటి చీడపీడలు గాని తెగులు గాని సోకకుండా విధానమునలో ప్రకృతి వ్యవసాయ విధానంలో నాటిన ఈ క్షేత్రంలో 5ఐ5 మీటర్లు లో పంట కోత ప్రయోగము చేయగా 30ఐ30 సెంటీమీటర్లు దూరంలో నాటిన క్షేత్రంలో 15.400 కేజీలు దిగుబడి పొందడం జరిగినది. దీనికంటే 40 ఐ 40 సెంటీమీటర్ల దూరంలో నాటిన క్షేత్రంలో 5ఐ5 మీటర్లు పంటకోత ప్రయోగంలో 15.850 కేజీలు దిగుబడి వచ్చినది. సాధారణ పద్ధతి కంటే ఈ ఈ పద్ధతిలో సేద్యం చేయడం వలన విత్తన ఖర్చు తగ్గి అధిక దిగుబడును సాధించవచ్చని ఈ ప్రకృతి వ్యవసాయ పంట కోత ప్రయోగం ద్వారా ఉత్తరాంధ్ర రీజినల్ అధికారి కే ప్రకాష్ గారు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ బాలి. సత్యనారాయణ గారు, గరుగుబిల్లి యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు, రైతు శాస్త్రవేత్త ఎలకల శంకర్రావు, గరుగుబిల్లి మరియు సోమలింగాపురం యూనిట్ ఐ సి ఆర్ పి లు మరియు రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 వ జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం 135వ జయంతి కార్యక్రమం చేపట్టడం జరిగింది ముందుగా చిత్రపటానికి పులమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ మాట్లాడు తూ స్వాతంత్ర్యోద్యమంలో జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని. తల్లి ఆలియా, తండ్రి మౌలానా ఖైరుద్దీన్. ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్. చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారన్నారు. 1904లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యాసదస్సులో, అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారని. తొలుత ముస్లిం లీగ్ ఆలోచనలతో బయలుదేరిన ఆయన పరాయి పాలనకు స్వస్తి పలకాలంటే సాయుధ పోరాటమే శరణ్యమని భావించి పలు విప్లవ సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. హిందూ-ముస్లింల మధ్య ఐక్యత కోసం తీవ్రంగా కృషి చేస్నున్న మౌలానా 'స్వరాజ్యం' సాధన కంటే ఈ దేశంలోని హిందూ-ముస్లింల ఐక్యతను సాధించడం అత్యంత ప్రధానమని ప్రకటించడం జరిగింది అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు రేహామన్ , స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరీంమ్ పాల్గొనడం జరిగింది.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏడు పాఠశాలల ప్రాజెక్టులు ఎంపిక

సీతానగరం నుండి జోగమ్మపేట, బూర్జ పాఠశాలలు ఎంపిక

విశాలాంధ్ర-పార్వతీపురం/ సీతానగరం: 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలు పార్వతీపురం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించగా రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లాలోని ఏడు పాటశాలల ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమ్ కుమార్ చెప్పారు.వంతరం, బూర్జ,జోగింపేట,పార్వతీపురం, జి ఎల్ పురం, మక్కువ మండలాలకు చెందిన పలు పాఠశాలల విధ్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంపికైనట్లు చెప్పారు.సీతానగరం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలు నవ్యశ్రీ, జ్యోత్స్న లతో పాటు బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హరిణిశ్రీ, హరితలు రూపొందించిన ప్రాజెక్టులు ఎంపిక అవ్వడం గమనార్హం. జిల్లాలో ఏడు ప్రాజెక్టులలో సీతానగరం మండలం నుండి రెండు ప్రాజెక్టులు ఎంపిక పట్ల ఎమ్మెల్యే జోగారావు, మండల ప్రజా ప్రతినిధులతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల విద్యాశాఖాధికారులు సూరిదేముడు, వెంకటరమణలు హర్షం వ్యక్తం చేసి వారికి అభినందనలు తెలిపారు. తమ పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికపట్ల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీసాల సన్యాసి నాయుడు,జొన్నాడ సంధ్యలు సర్పంచులు జి దాసు, కె సింహాచలంలు వారిపిల్లలను,ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

వైభవంగా అమ్మవారి కలస జ్యోతుల ఊరేగింపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి స్థానిక వనం గుడిలో కలస జ్యోతుల ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు.ఆలయ ఈవో సుధారాణి నిర్వహణలో ముందుగా అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేసి కలస జ్యోతులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 300 మంది పైడిమాంబ దీక్ష దారులు పాల్గొన్నారు. ఊరేగింపు రథం ను ఈవో సుధారాణి ,ఆలయ పూజారి బంటుపల్లి వెంకట్రావు, పాలకమండలి సభ్యులు తొలిసారిగా రథం లాగారు . అక్కడినుండి సిఎంఆర్, ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్, కన్యకా పరమేశ్వరి దేవాలయం ,గంట స్తంభం, మీదుగా మూడు లాంతర్ల వద్ద ఉన్న చదురు గుడికి చేరుకున్నారు. అనంతరం జ్యోతులను మెట్లపై పెట్టి దీక్ష దారులు అమ్మవారిని ఆరాధించారు.

36 పశువులకు చికిత్సలు

పశు వైద్యాధికారి సింహాచలం నాయుడు

విశాలాంధ్ర-వేపాడ: ఉచిత పశు వైద్య శిబిరంలో 36 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు మండల పశు వైద్యాధికారి బి సింహాచలం నాయుడు తెలిపారు. శనివారం నీలకంఠ రాజపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం, పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంలో 16 పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్స,15 పశువులకు డివార్మింగు,5 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్టు తెలిపారు.అనంతరం జరిగిన పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో పాడి పశువుల పెంపకం,ఏడాదికి ఒక దూడ జననం పట్ల రైతులకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను రైతులకు అందజేశారు. రైతులందరూ పాల దిగుబడి తగ్గుతుందని ఆలోచనతో పాడిపశువులను సకాలంలో కృత్రిమ గర్భధారణ చేయించడం లేదని అది మంచి పద్ధతి కాదని సూచించారు. పాడిపశువు ఈనిన 45 నుండి మూడు నెలల లోపు కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే ఏడాదికి ఒక దూడ పుట్టి రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆదిశగా రైతులందరూ ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గోపాలమిత్ర బి.సింహాద్రప్పడు, రైతులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఈబీ పోలీసులు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ఎ స్ . కో ట పట్టణంలోని దేవి బొమ్మ జంక్షన్ వద్ద అక్రమంగా మద్యం కలిగి ఉన్న సిమ్మ ఆదినారాయణ నుండి ఆరు (06) మద్యం సీసాలుతో పట్టుబడినాడని ఎస్ఈబీ సీఐ ఎస్.ధర్మారావు శనివారం తెలిపారు. ఈ దాడులలో ఎస్.ఐ రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జామి మండలం, జామి గ్రామంలో కొత్తల సూర్యనారాయణ అనే ఆసామి ఇరవై అయిదు మద్యం సీసాలతో పట్టుబడినట్టు సీఐ ధర్మారావు వెల్లడించారు. ఈ దాడులలో డీటీఎఫ్ ఎస్.ఐ ఎం.ఇబ్రహీం, వారి పిబ్బంది పాల్గొన్నారు.

ఎగువ బుడగరాయి లో భవిష్యత్తు కు గ్యారెంటీ

పడాల భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని మైదాన ప్రాంతాలతో పాటు ఎత్తైన కొండప్రాంతాల్లో కూడా టిడిపి నాయకురాలు పడాల భూదేవి విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. శనివారం మండ పంచాయతీ పరిధిలో నున్న ఎగువ బుడగరాయి, మద్య బుడగరాయి, దిగువబుడగరాయి గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పడాల భూదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు గూర్చి వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూచంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధిసాధ్య మౌతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని ముందుకు తీసికెళ్ళే సత్తా ఆయనతోనే సాధ్యం అన్నారు. మహాశక్తి, యువశక్తి, అన్నధాత వంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో టిడిపి పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట శాఖా గ్రంధాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20 వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ తెలిపారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు, నిరుద్యోగ యువత పాల్గొని గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చెత్త పారబోసే ప్లాస్టిక్ బకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో అరసబలగ గ్రామ పంచాయితీ సర్పంచ్ కొరగంజి సాయిరాం మరియు పంచాయితీ సెక్రెటరీ తాజ్ భేగం సమక్షం లో జగనన్న స్వచ్ఛ సంకల్పం లో భాగంగా తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చెయ్యటకు ప్లాస్టిక్ బకెట్లు పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ గ్రామం లో ప్రజలందరూ తడి చెత్త మరియు పొడి చెత్త వేరుగా మీ ఇంటికి వద్దకు వచ్చిన గ్రీన్ అంబాసిడర్ కు ఇచ్చి గ్రామాన్ని పరిశుభ్రం గా ఉంచడం లో మీ వంతు సహకారాన్ని అందిస్తారని కోరుకున్నట్లు తెలియజేశారు.

155 మంది రోగులకు వైద్య చికిత్సలు

విశాలాంధ్ర-వేపాడ : విశాఖ పట్నంనకు చెందిన శ్రీ సత్య సాయి భక్తులు మండలంలోని బానాది గ్రామంలో కేన్సర్ కు సంబందించిన మెడికల్ క్యాంపును శనివారం ఏర్పాటు చేసారు. శ్రీసత్యసాయి జోన్-3పరిధిలోని బానాది గ్రామ సత్యసాయి భజన మండలి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపులో బానాది, బల్లంకి, దబ్బిరాజుపేట గ్రామాలకు చెందిన 155మంది రోగులకు కేన్సర్ సంబంధిత పరీక్షలు జరిపి వైద్య చికిత్సలు జరిపారు. ఈ వైద్యశిభిరంలో గ్రామానికి చెందిన 17మంది పురుష సేవాదళ్, ఆరుగురు మహిళా సేవాదళ్, బాల వికాస్ పిల్లలు పాల్గొని విశేష సేవలందించారు.

రావికోనలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని రావికోన గ్రామంలో టీడీపి నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది.ఇంచార్జికు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెల్లి మినీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు,ఐటిడిపి కోఆర్డినేటర్ బర్నాల సీతారాం, పార్వతీపురం మండల పార్టీ అధ్యక్షులు బోనుదేవి చంద్రమౌళి, కార్యదర్శి జి.చంద్రమౌళి, కౌన్సిలర్ కోరాడ నారాయణ రావు, యువగళం పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పనుకువలసవద్ద రెండుచోట్ల కాలువ గండ్లు పరిశీలించిన టీడీపీ ఇంచార్జి

విశాలాంధ్ర-బలిజిపేట: మండ లంలోని పనుకువలస గ్రామంవద్ద పెదంకలం కాలువ రెండుచోట్ల గండ్లు పడటంతో పలగర, చిలకలపల్లి, నారాయణపురం తదితర గ్రామాల రైతులు గండ్లు పూడ్చే పనిని చేపట్టారురైతులు స్వచ్ఛందంగా ఇసుక బస్తాలతో గండ్లను కప్పడం జరిగింది. దీన్ని తెలుసుకున్న టీడీపీ ఇంచార్జి విజయచంద్ర హుటాహుటిన అక్కడికి చేరుకొని అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని వాళ్లతో పాటుగా ఆయన కూడా గండి కప్పే పనిలో పాల్గొన్నారు. ఆయన పదివేలు తనవంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు, టీడీపి నాయకులు పాల్గొన్నారు.

నీలకంఠాపురం గ్రామాల్లో వ్యాధినిరోధక టీకా కార్యక్రమం

విశాలాంధ్ర-బెలగాం: సీతానగరం మండలం పాపమ్మవలస, నీలకంఠాపురం గ్రామాల్లో వ్యాధినిరోధక టీకా కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షెడ్యూల్ ప్రకారం టీకా అర్హులైన పిల్లలు,గర్భిణీల వివరాలు, గడువు తేదీలను ఆర్సిహెచ్ రిజిష్టర్, టీకా కార్డుల్లో పరిశీలించారు. వ్యాక్సిన్ స్థితి(వివిఎం), కాల పరిమితి తనిఖీ చేశారు. గ్రామంలో ఉన్న ఐదేళ్ళ లోపు పిల్లలకు సకాలంలో టీకా వేయడం జరిగిందా అని, ఎవరైనా డ్రాప్ఔట్స్/లెఫ్ట్ ఔట్స్ ఉంటే గుర్తించి టీకా పూర్తి చేయాలన్నారు. టీకాలు వేయడం పూర్తైన వెంటనే ఆ వివరాలు యూవిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్ లో ఆన్లైన్ నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. టీకాలు వేయడం వల్ల ఉపయోగాలను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పిల్లలకు ఐరన్ సిరప్ ను వారానికి రెండుసార్లు ఒక ఎమ్ఎల్ ద్రావణం చొప్పున తప్పకుండా వేయించాలన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎదుగుదల నమోదు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు చైతన్య, జయలక్ష్మి, సిహెచ్ఓ సంధ్యారాణి, అంగన్వాడీ సిబ్బంది సత్యవతి, శకుంతల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిచేసే ముఖ్యమంత్రి జగనన్నకు మరోసారి పట్టం కడదాం

- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

- 4వ రోజు జయహో జగన్ పాదయాత్ర

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పముతో విజయనగరం జిల్లా స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తన నివాసమైన విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం, బొడ్డవర గ్రామం నుండి తిరుమల తిరుపతికి 43 రోజుల పాటు 820 కి.మీ.ల జయహెూ జగనన్న పాదయాత్రలో భాగముగా శనివారం విశాఖపట్టణం జిల్లా పెందుర్తి మండల కేంద్రం తాండ్రపాపారాయుడు వెలమ సంక్షేమ భవన్ వద్ద నుండి చిన్నయ్యపాలెం దగ్గరగల ఆంజనేయస్వామి దేవాలయం వరకు, మధ్యాహ్న భోజన విరామం తరువాత అచ్చటనుండి సబ్బవరం దగ్గర జయదుర్గ వేబ్రిడ్జి వరకు కొనసాగింది. ఎస్.కోట నియోజకవర్గం నుండి తిరుపతి వరకు పాదయాత్రగా 26 మంది వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్సీ వెంట నడుస్తున్నారు. ఈ పాదయాత్రకు జనం.. ప్రభంజనం వలే ప్రజలు కదిలి వచ్చారు. పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజుకి దారి పొడవునా పలు గ్రామాల ప్రజలు మంగళ హారతులతో స్వాగతించి, కొద్ది సేపు వారి వెంట నడిచారు. దారి పొడవునా జయహెూ జగన్ జయహెూ జగన్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పాదయాత్ర విరామంలో ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చిన విషయం గుర్తు చేశారు. గత టీడీపీ పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మ్యానిఫెస్టోను మాయం చేశారని ఎద్దేవాచేశారు. అందుకే ఇచ్చిన మాట తప్పని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ రెండవసారి పగ్గాలు చెపట్టాలనే సంకల్పంతో తిరుమల వరకు పాదయాత్ర చేసి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకొనున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఒక్కరూ వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిస్తూ దారి పొడవునా ఎమ్మెల్సీ రఘురాజు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. కాగా ఈ పాదయాత్రలో 4వ రోజు ఎమ్మెల్సీ వెంట ఎస్.కోట నియోజకవర్గం, గనన్నాకు ఎస్.కోట మండలం వెంకటరమణపేట సర్పంచ్ కోటి, ఎం.పి.టి.సి రామచంద్రరావు, ఎం.పి.టి.సి రాకోటి దారగిరి, మాజీ సర్పంచులు చామలాపల్లి బుజ్జి, పాటూరు గంగునాయుడు, నాయకులు రేవళ్ళపాలెం రామకృష్ణ, కృష్ణాపురం అప్పలరాజు, వెంకటరమణపేట ఆవాల కృష్ణ మరియు సత్యనారాయణ, ఎస్.కోట మోపాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పొల్యూషన్చెకింగ్ పేరుతో బలవంతపు వసూళ్లు

విశాలాంధ్ర-కురుపాం: పొల్యూషన్ చెకింగ్ వాహనం సిబ్బంది వాహనదారులు నుంచి బలవంతపు వసూళ్లు చేయడంపై ప్రజలు మండిపడ్డారు. శనివారం కురుపాం రావాడ రోడ్డులో వాహనాలు బలవంతంగా నిలుపుదల చేసి పత్రాలు చూపాలని ,తక్షణమే పొల్యూషన్ సర్టిఫికెట్ చేయించుకోవాలని నిలిపివేయడం అందరికీ విస్మయం గురిచేసింది. ఈ తరహా తీరుపై గతంలో పిర్యాదు లు అందినప్పటికీ పోలీసులు, రవాణాశాఖ నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఈ పొల్యూషన్ చెకింగ్ ఆగడాలు అడ్డుకట్ట లేకుండా పోయింది. రావాడ రోడ్డు ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో పొల్యూషన్ చెకింగ్ వాహనం సిబ్బందిలో మహిళా సిబ్బంది పలువురు అమాయక గిరిజన వాహనదారులపై దూర్భషలాడటం ఎవరికి పిర్యాదు చేయాలో తెలియక నిర్ఘాంత పోయారు. గత్యంతరం లేక కొందరు తెలిసిన వారి నుండి అప్పుతీసుకునీ మరి పొల్యూషన్ సర్టిఫికెట్ చేయించుకున్నారు. పార్వతీ పురం మన్యం ఆర్టిఓ స్పందించి ఈతరహా తీరు పై చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

ఏపి టిడ్కో ఛైర్మన్ ప్రసన్న కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: వర్షాభావ ప్రభావంతో రైతులు పంటలను కోల్పోయే పరిస్థితి నెలకొందని ఈ పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన. ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం మండలంలోని సంగంవలస గ్రామంలో పలువురు రైతులతో కలిసి పంట నష్టాన్ని పరిశీలించారు.ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ఎవ్వరు అధైర్య పడవద్దని జరిగినటువంటి నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి తగు న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖా అధికారులు తో మాట్లాడి పంట నష్టం మీద వెంటనే ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ను పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామ ఎంపీటీసీ, మాజీ ఎంపిటిసి పాల్గొన్నారు.

పల్లె పల్లెకు బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర-గజపతినగరం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బిజెపి పథకాల గూర్చి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు శనివారం గజపతి నగరం మండలంలోని గుడివాడ తమ్మ రాయుడిపేట ఎం గుమ్మడం గ్రామాల్లోని ప్రజలకు వివరించారు సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే బిజెపిని అండగా నిలవాలని కోరారు పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఏపీలో బిజెపి విజయానికి ఇది సంకేతం అన్నారు సీనియర్ నేతలు అయ్యగారి కామేష్ రగడ కళ్యాణి గౌరీ ఆరిశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దివాళి సైకిల్ ర్యాలీ నిర్వహించిన రెడ్క్రాస్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛదివాళి సైకిల్ ర్యాలీని రెడ్ క్రాస్ సెక్రటరీ కె. సత్యం ఆదేశాల మేరకు నిర్వహిం చారు. ఈ ర్యాలీని, జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి గూడ్స్ షెడ్ మీదుగా,కన్యకా పరమేశ్వరి గుడి, మూడు న్వంతర్లు, కోట, ఆర్.టి.సి కాంప్లెక్స్ మీదుగా, ప్రభుత్వ హాస్పిటల్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశం అందరు స్వచ్ఛత దివాళినే జరుపుకోవాలని, అధికంగా మరియు ఎక్కువ పొగ వచ్చే మతాబులు కాల్చవద్దని, కేకర్స్ కాల్చడం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుందని,దానితో పాటు ఊపిరితిత్తులు వ్యాధిగ్రస్తులకు ఎంతో నష్టం కలుగుతుందని తెలుపుతూ, దీపాలు, పువ్వులు అలంకరణ ద్వారా దీపావళి పండుగ జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్వచ్ఛంద కార్యకర్తలు మాజీ ఎంసీ సభ్యులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యంజిల్లా ప్రజలకు,జిల్లా పోలీసు సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. దీపావళి పండుగ చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణసంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని, పిల్లలపట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. దీపావళినాడు పటాసు సామాగ్రి కాల్చేటపుడు జిల్లాప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

స్వేర్ మార్షల్ ఆర్ట్స్ లో నిరంజన్ ప్రసాద్ కు కాంస్యం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జాతీయ స్థాయి స్వేర్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో జిల్లా కు చెందిన నిరంజన్ ప్రసాద్ కాంస్య పథకం సాధించాడు. ఈ నెల 7 నుంచి 9వరకు గోవాలో జరిగిన పోటీల్లో 216 మంది పాల్గొనగా, జిల్లాకు చెందిన నిరంజన్ మూడవ స్థానంలో నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ నుంచి 8 మంది బాలురు, 8 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 58 కేజీల విభాగంలో కాంస్య పథకం సాధించిన నిరంజన్ ప్రసాద్ ను సెట్విజ్ సీఈవో రాంగోపాల్ తో బాటు పలువురు అభినందించారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని జిన్నాం గ్రామంలో మహాశక్తి ఇంటింటా కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలకు శనివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో వైసిపి ప్రభుత్వం తీవ్రస్థాయిలో వివక్ష చూపించిందని అభివృద్ధికి ఆమడ దూరంలో ఆంధ్రప్రదేశ్ ఉందని అర్హులకు రావలసిన సంక్షేమ పథకాలను నిబంధనలు పెట్టి దూరం చేశారని అలాగే భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో భాగంగా టిడిపి పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ లో గల పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసి టిడిపి పార్టీని ఆశీర్వదించవలసిందిగా అభ్యర్థించారు రాష్ట్రంలో అసమర్థ అవినీతి ప్రభుత్వం నడుస్తుందని అభివృద్ధి చేయలేక చేతులు ఎత్తేసిందని వ్యక్తం చేశారు ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమస్థాయిలో ముందు కెళ్లా లంటే తిరిగి ఈ రాష్ట్రాన్ని అభి వృద్ధిలో పరుగులు పెట్టించా లంటే చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరమని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపిని ఆశీర్వదించాలని కోరారు అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిని దూసుకెళ్లాలంటే ఎక్కడ కచ్చితంగా టిడిపి జెండా ఎగిరే తీరాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిన్నాం మాజీ సర్పంచ్ కిలారి పైడితల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పైడిరాజు మాజీ ఎంపీటీసీ కరుమజ్జి కృష్ణ భాస్కరరావు మీసాల సన్యాసినాయుడు నాగేష్ కృష్ణ కిలారి వెంకటరమణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపల్లిలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం, గోపాలంపల్లి గ్రామంలోని మాజీ ఎంపీటీసీ వి.శివరామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నూకల సత్యారావు ఆధ్వర్యంలో బాబు ష్యురిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులతో కలిసి గోపాలపల్లిలోని బాబు ష్యురీటి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే లలితకుమారి ఇంటింటికి వెళ్లి పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజావేదిక ద్వారా ప్రజలకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మేనిఫెస్టోలోని అంశాలైన మహాశక్తి ద్వారా మహిళలకు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం పథకం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, మరియు ప్రతి ఇంటికి కుళాయి, అన్నదాత పథకం, యువగళం నిధి, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకం వంటి గ్రామ ప్రజలకు తెదేపా మినీ మేనిఫెస్టో సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బోనంగి జ్యోతి, ఉప సర్పంచ్ మూకల కృష్ణవేణి, మాజీ ఎంపీటీసీ %ఒ% బూత్ కన్వీనర్ వన్న శివరామకృష్ణ, గోపాలంపల్లి మాజీ ఉప సర్పంచ్ నూకల సత్యారావు, బొక్కవోలు రామలింగం, మూకల ఉపేంద్ర, మూకల వేంకట అప్పలనాయుడు, చొప్ప రామయ్యమ్మ, గొర్లె నాగరాజు, మూకల సూర్యనా రాయణ, చొప్ప కృష్ణ, మూకల శ్రీను, వనుము సన్యాసిరావు, రఘుమండ లక్ష్మి, వనుము కోటలక్ష్మి, పడాల మంగమ్మ, గొర్లె శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

శిథిల భవనంలో పాఠశాలలు... పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

విశాలాంధ్ర-వంగర : మండలంలో మెట్ట మగ్గూరు గ్రామంలో ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల శిధిలావస్థకు చేరుకొంది. 42 మంది విద్యార్థులు తో నడుస్తున్న ఈ పాఠశాల భవనం బీటలు వారి,ఎక్కడ కక్కడ పగుళ్లు తేరి పోయినప్పటికీ,వేరే గత్యంతరం లేక విద్యార్థులు ఆ శిధిలభవనం లోనే చదువులను కొనసాగిస్తున్నారు. భవనం పగుళ్లు,పెచ్చులూడిపోతున్న బిల్డింగ్ వల్ల విద్యార్థుల తల్లి తండ్రులు చూసి తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఫర్నీచర్, ట్యాప్‌లు ఎటువంటి సదుపాయాలు ఈ పాఠశాలకు కల్పించ లేదు.అంతే కాకుండా మహిళా విద్యార్థులు కు కనీసం లేవట్రీ సదుపాయం కూడా లేదు.గత 20 ఏళ్ల క్రితం నిర్మించిన లేవట్రీ లు శిధిలమై పోయాయి.పూర్తిగా అవి కూలిపోయాయి. నిర్మాణం లో నాణ్యత పాటించక పోవటం వల్ల పూర్తిగా ఎందుకూ పనికి రాకుండా పోయాయి. నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలన్నింటినీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు కేవలం కొన్నింటికే పరిమితం కాగా, ఏళ్లుగా అవస్థల మధ్య చదువులు సాగిస్తున్న విద్యార్థులు, పాఠశాల భవనం పట్లు పట్టించుకోవటం లేదన్న విర్శలున్నాయి. అ సౌకర్యాలకు మోక్షం లేకపోయినా పూర్తిగా పాడై అన్ని సమస్యల మధ్యే ఈ పాఠశాల నడుస్తుంది. నాడు,నేడు పథకం కిందను మండలంలో కొన్ని పాఠశాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందే,తప్ప ఈ మెట్టమగ్గూరు గ్రామ ఈ పాఠశాలకు రాజకీయం గా ఇక్కడ పాఠశాల మరమ్మతులకు, కొత్త భవనం మంజూరు కానీ, లేవట్రీలు తదితర విద్యార్థులకు అవసరమైనఎటువంటి సదుపాయాలు కల్పించక పోవటం పై సర్వత్రా ఈ గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. మండలంలో అవసరం లేని పాఠశాలలకు లక్షలాది రూపాయలు వెచ్చించి నిధులు అనవసరంగా ఏదో నామమాత్రపు అవసరం లేని ఖర్చులు పేరుతో నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అవసఅవసరమైన మెట్ట మగ్గూరు గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలకు నిధులు మంజూరు చేయటం లేదని ఆ గ్రామ విద్యార్థులు తల్లి తండ్రులు మండిపడుతున్నారు. సుమారుగా42 మంది విద్యార్థులున్నటు వంటి ఈ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిన పట్టించుకోక పోవటం పట్లు ప్రజలు ప్రభుత్వం,అధికారులు మీదనుదుమ్మెత్తి పోస్తున్నారు. విద్యార్థుల ఉన్న ఈ పాఠశాలలో రానున్న రోజులలో పరిస్థితిలు భయానకంగా మారుతున్నాయి. ఒక చినుకుకే చిత్తడిగా మారే పాఠశాల తరగతి గదులలో రానున్న రోజులలో భయం గుపెట్లో - బావితరం భవిష్యత్తు ఉన్నట్లు చెప్పకనే తెలుసుంది. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్యను అందించడం కోసం కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటనలకే పరిమిత మౌతుందన్న విమర్శ లున్నాయి. నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా మౌలిక వసతులు కల్పిస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు మాత్రం ఇటువైపు చుసిన పాపాన పోలేదు. పాఠశాల ఇలా ఉంటే రానున్న రోజులలో పరిస్థితిలు ఘోరంగా మారుతాయని వెంటనే ఉన్నతాధికారులు చొరవ తీసుకొని శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చి నూతన భవనం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ భవనం శిధిలావస్థకు చేరుకొన్న విషయాన్ని మండల విద్యాశా ఖాది కారి వై.దుర్గారావు దృష్టికి తీసుకెళ్లగా ఈ పాఠశాలకు నిధులు కోసం ప్రభుత్వ దృష్టికి తీసు కెల్లామని,నిధులు మంజూరు అయ్యే సూచనలున్నాయని వివరించారు.

పోలీస్‌స్టేషన్లో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ

విశాలాంధ్ర-పార్వతీపురం/కురుపాం: పార్వతీపురం మన్యంజిల్లాలోని కురుపాం మండలం నీలకంఠాపురం,సీతంపేట పోలీస్ స్టేషన్లకు,పాలకొండ సర్కిల్ కార్యాలయం వార్షిక తనిఖీనిశనివారం విశాఖ రేంజ్ డిఐజి శ్రీ ఎస్. హరికృష్ణ చేపట్టారు. ముందుగా ఆయా స్టేషన్ల యొక్క సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ లోని ఎస్ ఐ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది గదులను మరియు కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులు,స్టేషన్ యొక్క చుట్టుపక్కల పరిసరప్రాంతలను భద్రతా ఏర్పాటులను పరిశీలించినారు. నీలకంఠాపురం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటే కార్యక్రమన్ని చేపట్టారు. అనంతరం గత 3 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న కేసులను మరియు క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు, మావోయిస్టు సంభదిత కేసుల వివరాలు , రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్, ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు . కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసారు . కీలక కేసులను గుర్తించి వాటిని సాక్షాదారాల తో నిరూపించి నిందితులకు శిక్ష పడేలా చేయాలని విశాఖ రేంజ్ డీఐజీ ఎస్. హరికృష్ణ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.గంజాయి,అక్రమ నాటు సారా తయారీ,రవాణా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం స్టేషన్ లో ఏర్పాటు చేసిన సి సి కెమారాలును పరిశీలించి వాటిగురించి తగు సూచనలు ఇచ్చారుఅనంతరం, పోలీసు స్టేషన్ల సిబ్బందితో డిఐజి గారు మమేకమై, వారి గ్రీవెన్సు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా ఎస్పీ వి క్రాంత్ పాటిల్ , పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ జి.వి.కృష్ణా రావు , ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యన్నారాయణ, పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, నీలకంఠాపురం ఎస్.ఐ. అనిల్, పాలకొండ ఎస్.ఐ. శివప్రసాద్, సీతంపేట ఎస్.ఐ. నీలకంఠం, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ల ఐక్యతే సమాజానికి మేలు

జనసేన నాయకుడు గురాన అయ్యలు

జర్నలిస్ట్ లకు దివాళీ గిఫ్ట్ వితరణ



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జర్నలిస్ట్ ల ఐక్యతే సమాజానికి మేలు చేస్తుందని, తద్వారా మంచి సమాజాన్ని, దేశాన్ని నిర్మించుకోగలమని జనసేన నాయకుడు గురనా అయ్యలు అన్నారు. విజయనగరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని వర్క్ జర్నలిస్ట్ లకు దీపావళిని పురస్కరించుకొని దివాళీ గిఫ్ట్ ను అయన వితరణగా అందించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ జర్నలిస్ట్ లంతా ఒకే తాటిపై ఐక్యంగా కనిపించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. అంతా ఐక్యంగా ఉంటేనే సమాజంలోని రుగ్మతలను పారద్రోలగలరని, పాలనలో అవినీతిని రూపుమాపగలరని అన్నారు. ఆశ్రీత పక్షపాతం చూపక, తప్పు చేసిన వాళ్ళు ఎంతటి వారైనా వారిని ప్రజల పక్షాన ప్రశ్నించే హక్కు జర్నలిస్ట్ లకే ఉందని అన్నారు. తమ తండ్రి స్వర్గీయ గురాన సాధురావు నాటి కాలం నుంచి అయన వారసత్వంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నామని, జర్నలిస్ట్ లకు తమ కుటుంబంతో అవినాభవ సంబంధం ఎల్లప్పుడూ కొనసాగుతూనే ఉంటుం దన్నారు. జర్నలిస్ట్ మిత్రులకు ఏ అవసరం వచ్చినా తన వంతుగా ముందుంటానని అన్నారు. అనం తరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అయ్యలను ఉచిత రీతిన దుస్సాలువ కప్పి సత్కరించారు. అదేవిదంగా నగరంలో ప్రముఖ వ్యాపారి శ్రీరామ ఫైర్ వర్క్స్ యజమాని రవ్వా శ్రీనివాస్ రావు కూడా ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లకి దివాళీ గిఫ్ట్ బాక్స్ ని అందించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా విచ్చేసిన గురాన అయ్యలు, విశిష్ట అతిధిగా విచ్చేసిన డిపీఆర్వో డి రమేష్ చేతుల మీదుగా ఈ గిఫ్ట్ను జర్నలిస్ట్ లకు అందించడం జరిగింది. ఈ కార్య క్రమంకి ఏంఏంఎల్ నాయుడు, ఏం ఎస్ ఎన్ రాజు, అవనాపు సత్యనారాయణ ప్రధాన బాధ్యత వహించగా, సీనియర్ జర్నలిస్ట్ లు డీడీ శివ ప్రసాద్, గమిడి కోటేశ్వరరావు, బూరాడ శ్రీనివాస్ రావు, అల్లు సూరి బాబు, మహా పాత్రో, పంచాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో గజరాజు హల్‌చల్

విశాలాంధ్ర-బెలగాం: ఒడిశాలో గత వారం రోజులుగా ఒంటరి ఏనుగు హరి ఉన్నాడని అయితే మరో రెండు రోజుల్లో తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా అటవీశాఖ అధికారి జి.ఎ.పి ప్రసూన తెలిపారు. కాబట్టి, ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఉన్న గ్రామాలు చాలా జాగ్రత్తగా ఉండాలని, సమాచారం ఉంటే అటవీ శాఖకు తెలియజేయాలని కోరుతున్నామన్నారు. ఏడు ఏనుగుల గుంపు ప్రస్తుతం తులసి రామినాయుడు వలస వద్ద ఉందని, చుట్టుపక్కల గ్రామాలైన దళాయివలస, ఉద్దవోలు, బురద వెంకటాపురం, గొల్లవాని వలస, గొట్టివలస, సీమలవాని వలస, ఉల్లిభద్ర, మరుపెంట, సంభానవలస, ఎర్రన్నగుడి గ్రామాలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మానవ-ఏనుగుల నష్టాన్ని తగ్గించడానికి, మానవ-ఏనుగుల సంఘర్షణను తగ్గించడానికి అటవీ శాఖ తన శాయశక్తులా ప్రయత్నిస్తోందన్నారు. ఏనుగులను చూసేందుకు, శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో గుమిగూడకుండా సహకరించాలని కోరారు. పండుగ సమయాల్లో ఏనుగులను చూసేందుకు పెద్ద ఎత్తున గుమికూడుతున్నారని, దీంతో ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ప్రమాదం పెరుగుతుందని డిపార్ట్‌మెంట్ గమనించిందన్నారు. దీపావళి సందర్భంగా ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో అధిక శబ్దం ఉండే బాంబులను ఉపయోగిం చవద్దని అటవీ శాఖ గ్రామస్తులను కోరుతోందన్నారు. రాత్రి 8:00 గంటలలోపు బాణసంచా కాల్చడం పూర్తి చేయాలని, ఈ బాంబులను ఉపయోగించి ఏనుగులను ఎవరూ ఆటపట్టించకూడదని హాని చేయకూడదని తేలితే వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏనుగు హరి దర్శనానికి సంబంధించిన ఏదైనా సమాచారం 8790418918-కృష్ణారావు (ఎఫ్.బి.ఓ) పార్వతీపురం, 9493399467 - మనోజ్ (ఎఫ్ఎస్ఓ) పార్వతీపురం కు తెలియచేయాలన్నారు.

దీపావళికి...ఈ చిన్న పొరపాట్లు అస్సలు చేయొద్దు

విశాలాంధ్ర-బెలగాం : ప్రజలు ఒక్కొక్క పండుగ ఒక్కొక్క రకంగా పూజలు, ఉపవాసాలు చేస్తూ ఉంటారు. అలా చేసేటప్పుడు కొన్ని చిన్న చిన్న పొరపాట్లను కూడా చేస్తూ ఉంటారు. అసలు దీపావళి పండుగ అంటేనే దీపాల పండుగ అని అర్థం. అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానం అనే వెలుగుని మన జీవితంలో నింపడమే దీపావళి ముఖ్య అర్థం. సాధారణంగా అమావాస్య రోజు రాత్రి చీకటి మయంగా ఉంటుంది కాబట్టి ఆ చీకట్లను పారద్రోలి మనలో ఉండే అజ్ఞానాన్ని తరిమికొట్టడమే ఈ పండుగ ముఖ్య అర్థం. దీపావళి పండుగ రోజు లక్ష్మీదేవి వైకుంఠం నుండి భూమి పైకి వస్తుందని అందుకే ఆమెకు దీపాలతో స్వాగతం పలుకుతారని వేద పండితులు చెబుతూ ఉంటారు. అందుకోసమే దీపాలు వెలిగించేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు చేయకూడదు. దీపం వెలిగించేటప్పుడు ఈ మంత్రాన్ని చదువుతూ వెలిగించాలి. దీపం సర్వతమోపహం దీపో హరతుమే పాపం దీపలక్ష్మీనమోస్తుతే అంటూ దీపాన్ని వెలిగిస్తే ఆ ఇంట్లో సుఖసంతోషాలు ఉంటాయి. దీపారాధన చేయటానికి వెండి, ఇత్తడి ప్రమిదలకు కన్నా మట్టి పాత్రలే మంచిది. ఎందుకంటే లోహం వెడక్కడంతో భూమి వేడెక్కే అవకాశం ఉంది. మట్టి ప్రమిదలైతే వేడిని గ్రహిస్తాయి కాబట్టి వీటిని ఉపయోగించడమే మంచిది. అందుకే దీపావళి రోజు దీపాలు వెలిగించడం ఆ కుటుంబ సభ్యులకు ఎంతో మంచిది.